క్లుప్తంగా

వైభవంగా రుద్రాభిషేకం



శివలింగానికి పూజలు చేస్తున్న మధ్వ పురోహితుడు మధ్వేష్

బోట్‌క్లబ్: కార్తిక మాసం సందర్భంగా స్థానిక గోడారిగుంట జర్నలిస్టు కాలనీలో ఉన్న రమా సహిత సత్యదేవ మందిరంలో ఆదివారం ఉమా సాంబశివ లింగానికి ఘనంగా రుద్రాభిషేకం నిర్వహించారు. తొలుత శివలింగానికి గంగా జలాలతో అభిషేకం, అనంతరం పంచామృతాభిషేకం, ఏకాదశ సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలు, కుంకుమలతో ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. ఈ సందర్భంగా మధ్వ పురోహితుడు యాతగిరి మధ్వేష్ మాట్లాడుతూ, కార్తికమాసం విష్ణుమూర్తి అనుగ్రహంతో పాటు, శివానుగ్రహాన్ని కూడా పొందగలమన్నారు. ఇటువంటి కార్యక్రమం వల్ల భక్తులు పొందే విశేషమైన దివ్యానుగ్రహ వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీ బ్రౌన్ జయంతి



బ్రౌన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శిరీష తదితరులు

కాకినాడ రూరల్: ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, ప్రజలందరికీ అర్థమయ్యేలా ప్రచురించి, భాషకు ఓ వ్యాకరణం, నిఘంటువు ఏర్పడడానికి కృషి చేసిన ఆంగ్లేయుడు సీపీ బ్రౌన్ జయంతిని స్థానిక రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రౌన్ చిత్రపటానికి సాహిత్యవేత్త డాక్టరు వేదుల శిరీష, అడబాల రత్నప్రసాద్, రాజా తదితరులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. సాహిత్యవేత్త శిరీష మాట్లాడుతూ, 1798 నవంబర్ 10న బ్రౌన్ జన్మించారని చెప్పారు. ఆయన తెలుగు భాషను నేర్చుకోవడంతో పాటు, ఎనలేని మక్కువ చూపారన్నారు. తెలుగు తాళపత్ర ప్రతులను సేకరించారని, వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించారన్నారు. తెలుగు సూర్యుడుగా బ్రౌన్ బిరుదు పొందారని కొనియాడారు.

కరపలో నేడు కార్తిక దీపోత్సవం



భజన చేస్తున్న శ్రీరామ భక్త భజన సమాజం వారు

కరప: కార్తికమాసం సందర్భంగా గ్రామంలో సోమవారం 20వ కార్తిక దీపోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు దీపాల సంబరం కమిటీ తెలిపింది. ప్రతి ఏటా కార్తిక మాసం రెండో సోమవారం భక్తులిచ్చిన విరాళాలతో దీపాల సంబరం జరుపుతారు. మూడు రోజుల ముందుగా శివపార్వతులను నిలిపి, కేదారేశ్వర స్వామికి పూజాదికాలు నిర్వహించారు. మూడు రోజుల పాటు శ్రీరామ, భక్తప్రహ్లాద భక్త భజన సమాజం వారితో భక్తిగీతాలతో భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. సోమవారం కార్తిక దీపోత్సవం జరుపుతారు. సంబరం రోజున కోటి కార్తిక దీపాలు వెలిగించి, మ్యూజికల్ ఆర్కెస్ట్రా, గరగ నృత్యాలు, దేవీ,దేవతల వేషధారణలతో కూడిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు కమిటీ వివరించింది. తెల్లవారుజామున బాణసంచా కాలుస్తారు.

నేడు డయల్ యువర్ కమిషనర్

కాకినాడ సిటీ: నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాలు సోమవారం యథావిధిగా జరుగుతాయని కమిషనర్ భావన ఆదివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్‌కు ఫోన్ ద్వారా వచ్చే సమస్య లు నమోదు చేసుకుంటారన్నారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో నేరుగా నగర ప్రజలు అందించే సమస్యల అర్జీలను స్వీకరించనున్నట్లు తెలిపారు. నగర ప్ర జలంతా ఆయా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ భావన కోరారు.

సినిమాలు

ఆనంద్ సినిమాస్ 4 స్క్రీన్:	లక్కీ భాస్కర్, అమరన్, బఘీర, సింగం అగైన్
దేవీ మల్టీప్లెక్స్ 4 స్క్రీన్:	భూల్ భులయ్యా-3, లక్కీ భాస్కర్, అమరన్, బఘీర
లక్ష్మీ:	క
సత్యగౌరి:	లక్కీ భాస్కర్
తిరుమల:	బఘీర
సిఅండ్‌సీ1:	అమరన్
సీఅండ్‌సీ2:	క
శ్రీప్రియ:	లక్కీ భాస్కర్
పద్మప్రియ:	దేవర
సూర్య1(వాకలపూడి):	లక్కీ భాస్కర్



విద్యుత్ స్తంభం విరగడంతో ప్రమాదకరంగా ఉన్న వైరు



పార్కులో విరిగిపోయిన రెయిలింగ్



పార్కులో తగులబెడ్తున్న చెత్త



బోట్ క్లబ్ పార్కు ముఖద్వారం



పార్కు బెంచీపై నిద్రిస్తున్న కుక్క

ఉద్యానం.. అధ్వానం

- బోట్ క్లబ్ పార్కులో సమస్యల వెల్లువ
- సందర్శకులకు తప్పని అవస్థలు
- అడుగడుగునా అపరిశుభ్రత
- పాడైన చిన్నారుల క్రీడా పరికరాలు
- చెత్తను తరలించకుండా దగ్ధం చేస్తున్న సిబ్బంది

బోట్‌క్లబ్: నిత్యం బిజీగా ఉండే ప్రజలు కాసేపు సేద తీరేందుకు బోట్‌క్లబ్ పార్కుకు వస్తే అక్కడ సమస్యలు సందర్శకులకు స్వాగతం పలుకుతున్నాయి. చిన్నారులు ఆడుకునే క్రీడా పరికరాలు పాడై, నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పార్కులో పారిశుధ్యం మరీ అధ్వానంగా తయారైంది. పార్కులో ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకుపోయి కనిపిస్తున్నాయి . ఎప్పుడో వారం, పది రోజులకు ఒకసారి పార్కు శుభ్రం చేసి, అక్కడి చెత్తను మాత్రం తరలించకుండా.. గుట్టలుగా వేసి తగులబెడుతున్నారు. దీంతో పార్కుకి వచ్చే సందర్శకులకు పొగ కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఈ పార్కుకు ఉదయం, సాయంత్రం సుమారు పది వేల మందికి పైగా సందర్శకులు వస్తుంటారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పార్క్ ఎంతో సుందరంగా ఉండేది. ప్రతిరోజు పారిశుధ్య సిబ్బంది ఇక్కడి చెత్తను సుదూరంగా తరలించేవారు. పార్కు కూడా ఎంతో ఆహ్లాదకరంగా ఉండేది. చిన్నారులు, పెద్దలు హాయిగా సేదతీరేందుకు వచ్చేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పార్కు నిర్వహణ లోపంతో మరింత అధ్వానంగా తయారైంది.



పార్కులో ధ్వంసమైన చిన్నారుల ఆట వస్తువులు

మరమ్మతులకు నోచుకోక..

పార్కులో పాడైన ఏ వస్తువుకైనా సరే మరమ్మతులు చేయకపోవడంతో సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. పార్కులో సుమారు 20కి పైగా విద్యుత్ స్తంభాలు విరిగి, పడిపోయాయి. వాటికి కనీసం మరమ్మతులు చేయకుండా అలాగే వదిలేశారు. పలు విద్యుత్ స్తంభాల వద్ద ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులో ఉన్నాయి. ఎవరైనా చిన్నారులు తెలియకుండా అక్కడికి వెళితే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. కార్పొరేషన్ అధికారులు మాత్రం ఇవేమీ తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

భయపడుతూనే..

పార్కులో చెత్తాచెదారం పేరుకుపోవడంతో విష జంతువులకు ఆవాసాలుగా మారింది. దీంతో తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో పార్కుకు వచ్చే వాకర్లు నిత్యం భయపడుతూనే వాకింగ్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది . పార్కులోకి కుక్కలు సైతం యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. పార్కులో ఉన్న బెంచీలపై అవి నిద్రిస్తుండడం సాధారణంగా మారింది. కుక్కలు వాకింగ్ ట్రాక్‌పై తిరుగుతుండడంతో వాకింగ్‌కు వచ్చే మహిళలు భయపడుతున్నారు. కుక్కలు పార్కులోకి రాకుండా సెక్యూరిటీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని వాకర్లు కోరుతున్నారు.

మందుబాబులకు అడ్డాగా..

చీకటి పడితే మందుబాబులకు ఈ పార్కు అడ్డాగా మారిపోతోంది. పార్కులోని పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపోయి, వాటికి మరమ్మతులు చేయకపోవడంతో, చీకటి పడితే అక్కడ అంధకారం అలముకుంటోంది. దీంతో అక్కడ మందుబాబులు అడ్డాగా చేసుకున్నారు. పూటుగా మద్యం సేవించి ఖాళీ మద్యం సీసాలను అక్కడే పడేస్తున్నారు. ఆ మద్యం సీసాలు వాకింగ్ చేసే ప్రదేశాల్లో సైతం పగులగొడ్తున్నారు. దీంతో వాకర్లకు గాయాలు, ఇబ్బందులు తప్పడం లేదు. ఈ పార్కులో సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా ఇవేమీ వారికి పట్టడం లేదు.

పనిచేయని సీసీ కెమెరాలు

పార్కులో సీసీ కెమెరాలు ఉన్నా, ప్రస్తుతం అవి పనిచేయకపోవడంతో పార్కులో అసాంఘిక కార్యక్రమాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. కార్పొరేషన్ అధికారులు సీసీ కెమెరాలు కూడా మరమ్మతులు చేయలేని దుస్థితిలో ఉంది. సీసీ కెమెరాలు పనిచేస్తే.. రాత్రి సమయాల్లో మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్ట పడుతుంది. వారిని గుర్తించి చర్యలు తీసుకునేందుకు వీలుగా ఉంటుంది. ప్రస్తుతం సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడంతో అక్కడ సెక్యూరిటీ సిబ్బంది ఏమీ చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి.

పార్కును సందర్శించిన నేతలు

కాకినాడ రూరల్: బోట్‌క్లబ్ పార్కుపై నిర్లక్ష్యం తగదని, దీనిని అభివృద్ధి చేసి పర్యాటకంగా తీర్చిదిద్దాలని పౌర సేవా సంఘం నేతలు డిమాండ్ చేశారు. సంఘ కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు, సభ్యులు చింతపల్లి అజయ్‌కుమార్, పెద్దింశెట్టి రామకృష్ణ, పులి సతీష్, వెలగా భాస్కర్ తదితరులు ఆదివారం బోట్‌క్లబ్ పార్కును సందర్శించారు. స్మార్ట్ సిటీ నిధులతో అభివృద్ధి చేసి, ఆ తరువాత నిర్లక్ష్యంగా వదిలేశారని ఆరోపించారు. బోట్‌క్లబ్‌లో బోట్ షికారు ఏర్పాటుతో పాటు, చెత్తాచెదారం తొలగించి, పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలన్నారు.

చాలా అధ్వానంగా ఉంది



సాయంత్రం వాకింగ్ వస్తుంటాను. పార్కు చాలా అధ్వానంగా ఉంది. చెత్తను తగులబెట్టడం వల్ల పొగ వాకింగ్ చేసేటప్పుడు కళ్లలోకి వస్తుంది. పది రోజులకు ఒకసారి ఇలాగే తగులబెడుతున్నారు. చెత్త తగులబెట్టకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– పోకనాటి ప్రభాకరమూర్తి, వాకర్

బోట్‌క్లబ్ షికార్ ఏమైంది?



ఒకప్పుడు ఈ పార్కులో బోట్ క్లబ్ షికారును సందర్శకులు ఎంతో ఇష్టపడేవారు. ప్రస్తుతం అధికారులు ఈ పార్కు ఆధ్వానంగా తయారైనా, ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించడం లేదు. దీంతో పార్కులో రోజురోజుకూ సమస్యలు పెరుగుతున్నాయి. దీంతో సందర్శకులు పార్కుకు వచ్చేందుకు ఇష్టపడడం లేదు.

– దూసర్లపూడి రమణరాజు, కన్వీనర్, పౌర సంక్షేమ సంఘం

అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే న్యాయం చేయాలి

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని బాధితుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఇప్పటికే బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి బాధలను పరిగణలోకి తీసుకొని, ఆదుకోవాలని అన్నారు. కాకినాడ, కోనసీమ జిల్లాల అగ్రిగోల్డ్ బాధితుల సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం స్థానిక గాంధీభవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల మాట్లాడుతూ, బాధితులకు గత 28న ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఈ సమస్యపై ఈ శాసన సభ సమావేశంలో చర్చించి, శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. బాధితుల సమస్యలపై సంఘ నాయకులు చర్చించారు.



అగ్రిగోల్డ్ బాధితుల సమావేశంలో మాట్లాడుతున్న ముప్పాళ్ల

మోదీ నియంతృత్వ పోకడలపై పోరాడాలి

కాకినాడ సిటీ: ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నియంతృత్వ పోకడలు అవలంబిస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా దేశ ప్రజానీకం పోరాడాలని ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వన్ నేషన్ – వన్ ఎలక్షన్ పేరిట కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల విధానం తీసుకు వస్తోందని, ఇది రాజ్యాంగ వ్యతిరేకమని, దీనిని ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని అన్నారు. రోజు రోజుకూ నిత్యావసర వస్తువుల ధరలు పెంచుకుంటూ పోతున్నారని, పెట్రోల్, డీజిల్ ధరలపై నియంత్రణ లేదని ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని, దేశాన్ని కాపాడుకోవాలంటే మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాలని అన్నారు. ఉచిత ఇసుక విధానంపై చంద్రబాబు దృష్టి కేంద్రీకరించాలని, క్షేత్ర స్థాయిలో ఇసుక మాఫియా పేట్రేగిపోతోందని, నిర్మాణ రంగ కార్మికులకు ఇసుక ఇంకా అందుబాటులోకి రాలేదని పేర్కొన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, సోమవారం జరిగే ఉద్యమానికి సీపీఐ సంపూర్ణ సహకారం ఉంటుందని నాగేశ్వరరావు తెలిపారు. ఇంటి స్థలాలపై ఈ నెల 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయాల ముందు పేదలందరూ అర్జీలివ్వాలని, ఈ అంశాన్ని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు, జిల్లా కార్యదర్శి బోడ కొండ, జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి అలంకార ఉత్సవాలు

బోట్‌క్లబ్: రజిత చిన్న దశావతార అలంకార ఉత్సవాలను స్థానిక మెయిన్ రోడ్డులోని సీతారామస్వామి ఆలయంలో ఈ నెల 12 నుంచి 29వ తేదీ వరకూ నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో యర్రా వేంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు స్వామి వారు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమిస్తారని చెప్పారు. స్వామి వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లే రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగుళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగుళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నైసెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నైసెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రగాచి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగుళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగుళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగుళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కొయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రుఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకులం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55

జంక్షన్‌లో టెన్షన్

- పేరుకే సామర్లకోట ముఖ్య రైల్వే స్టేషన్
- ప్రయాణికులకు సేవలు అంతంతమాత్రం
- రిజర్వేషన్ టైమ్ కుదింపుతో ఇక్కట్లు
- ఇప్పటివరకు సీసీ కెమెరాలు లేని వైనం
- రైల్వే శాఖ తీరుపై ప్రజల మండిపాటు

బుల్లెట్ ట్రైన్‌ను పట్టాలెక్కిస్తున్నామంటూ ఓ వైపు రైల్వే శాఖ గొప్పలు చెప్పుకొంటోంది. మరోవైపు రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు కనీస మౌలిక సేవలు, సదుపాయాలు కల్పించడంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోంది. సాధారణ, చిన్న రైల్వే స్టేషన్ల మాట పక్కన పెడితే.. విజయవాడ–హౌరా లైన్‌లో జిల్లాలోనే ముఖ్య కూడలిలో ఉన్నటువంటి సామర్లకోట రైల్వే స్టేషన్‌లో కనీసం రిజర్వేషన్, ఎంక్వైరీ కౌంటర్లు సక్రమంగా పనిచేయకపోవడంపై ప్రయాణికులు తీవ్రంగా మండిపడుతున్నారు.



సామర్లకోట రైల్వే స్టేషన్

సామర్లకోట: జిల్లాకు ముఖ్య కూడలి ప్రదేశంగా స్థానిక రైల్వే స్టేషన్‌కు పేరుంది. అయితే పేరుకు మాత్రమే సామర్లకోట రైల్వే జంక్షన్‌గా ఉందని, ప్రయాణికులకు మాత్రం సేవలు పూర్తి స్థాయిలో అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాకినాడ, ఏలేశ్వరం, పిఠాపురం, ప్రత్తిపాడు, కిర్లంపూడి, పెద్దాపురం ప్రాంతాల నుంచి విశాఖపట్నం, విజయవాడ వైపు ప్రయాణం చేసే ప్రయాణికులు సామర్లకోట రైల్వే స్టేషన్‌కు రావలసి ఉంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రైల్వే స్టేషన్ బస్సు కాంప్లెక్స్‌లు ఎదురెదురుగా ఉండటంతో, ప్రయాణికులు సులభంగా గమ్యాలకు చేరుకుంటున్నారు. రైల్వే స్టేషన్‌లో రిజర్వేషన్ బుకింగ్, ఎంక్వైరీ కౌంటర్లతో పాటు, సాధారణ బుకింగ్ కౌంటర్లు ఉన్నాయి. రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్, ఎంక్వైరీ కౌంటరు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు పని చేసేవి. దాంతో దూర ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు సామర్లకోటకు వచ్చి రిజర్వేషన్ టిక్కెట్లు తీసుకుంటారు.

రిజర్వేషన్, ఎంక్వైరీ సమయం కుదింపు

రిజర్వేషన్, ఎంక్వైరీ కౌంటర్ల సమయం కుదించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 వరకు, తిరిగి సాయంత్రం 4.30 నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే ప్రస్తుతం పని చేస్తున్నాయి. దాంతో దూర ప్రాంతాల నుంచి భోజనాలు చేసి, రిజర్వేషన్ టిక్కెట్ల కోసం వచ్చే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైళ్ల సమాచారం తెలుసుకోవాలని ప్రయత్నం చేసే వారికి అసంతృప్తి మిగులుతోంది.

సహకరించని ఉద్యోగులు!

ఎంక్వైరీ కౌంటర్లు మూసి వేసి ఉండటంతో సాధారణ బుకింగ్ కౌంటర్లలో ఉద్యోగులు సమాధానం సక్రమంగా ఇవ్వకపోవడంతో ప్రయాణికులు శాపనార్థాలు పెడుతూ వెనుదిరుగుతున్నారు. రిజర్వేషన్ టిక్కెట్ కౌంటరు వద్దకు వెళ్లి వచ్చే సమయానికే వాహనాల పార్కింగ్ ఫీజు చెల్లించాల్సి వస్తోందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే స్టేషన్ ఆవరణలో సామగ్రి చోరీకి గురవుతున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. సీసీ కెమెరాలు ఉంటే, కొంతవరకు సామాన్లకు భద్రత ఉంటుందని అంటున్నారు.



ఉదయం 11.30 తర్వాత మూతపడిన రిజర్వేషన్ కౌంటర్

ఉద్యోగులను తగ్గించడం వల్లే..



రైల్వేలో ఉద్యోగుల సంఖ్యను కుదించడంతో రిజర్వేషన్, ఎంక్వైరీ బుకింగ్ కౌంటర్ల సమయం తగ్గించాల్సి వచ్చింది. రైల్వే స్టేష న్ ఆవరణలో సీసీ కెమెరాలు ఏ ర్పాటు చేయడానికి అనుమతి వచ్చింది. వైరింగ్ పను లు పూర్తయ్యాయి. రెండు నెలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. రైల్వే జంక్షన్ కావడంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసుల నుంచి ఒత్తిడి వస్తోంది.

– ఎం రమేష్, మేనేజర్, సామర్లకోట రైల్వే స్టేషన్